రాయికల్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

గౌడ కులస్తులకు అండగా బీఆర్ఎస్ అండ

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- కిష్టంపేట ఎల్లమ్మ పట్నాల్లో పూజలు

రాయికల్, ఫిబ్రవరి 20 : గౌడ కులస్తులకు బీఆర్ఎస్ సర్కార్ అండగా నిలిచిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ గుర్తు చేశారు. కిష్టంపేటలో మంగళవారం నిర్వహించిన రేణుకాఎల్లమ్మ పట్నాల వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. జగిత్యాల నియోజకవర్గంలో 4 లక్షల ఈత, తాటి మొక్కలు నాటామని చెప్పారు. మాజీ సర్పంచ్ స్వరూపాగోపి, ఎంపీటీసీ సారికాగంగాధర్, గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్, రూరల్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యేకు ఆహ్వానం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 20: జగిత్యాల పట్టణంలోని కొత్తవాడలో సంతాన నాగలక్ష్మి దేవత ప్రతిష్ఠ మహోత్సవానికి రావాలని మంగళవారం మున్నురుకాపు సంఘ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం వడ్డెర కాలనీకి చెందిన ప్రమీల కొడుకు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన అక్షయ శస్త్ర చికిత్స చేసుకోగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంతర్గాంకు చెందిన నగేశ్ మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.నాచుపల్లికి చెందిన ఎస్ఐ మనోహర్‌రావు తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఇష్టపడి చదివితేనే సత్ఫలితాలు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 20: విద్యార్థులు ఇష్టపడి చదివితేనే సత్ఫలితాలు వస్తాయని పెద్దాపూర్ గురుకుల పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. మంగళవారం పెద్దాపూర్ బాలుర గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత ఏడాది పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు రూ. 10 వేలు అందజేశారు. అలాగే 5 నుంచి 10వ తరగతి వరకు ఎస్ఏ పరీక్షల్లో మొదటి ర్యాంకులు పొందిన విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, ప్యాడ్‌లను బహూకరించారు. ప్రిన్సిపాల్ విద్యాసాగర్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఉపాధ్యక్షుడు తిరుపతి ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పెగడపల్లి, ఫిబ్రవరి 20: మద్దులపల్లిలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంజూరు చేసిన రూ.5లక్షల ఉపాధి నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను విండో డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి మంగళవారం ప్రారంభించారు. నాయకులు అనిల్, సంజీవ్, జీవన్‌రెడ్డి ఉన్నారు.

కథలాపూర్, ఫిబ్రవరి 20 : సిరికొండలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు మంగళవారం నాయకులు భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పథకం నిధులు రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు, రూ. 5 లక్షలతో డ్రైనేజీ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హైమావతి, నాయకులు హఫీజ్, రాజు, ఉన్నారు.

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 20 : అయిలాపూర్, పైడిమడుగు, జోగన్‌పల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు భూమి పూజ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME
★I, KUDIKALA RAMA DEVI, R/o. 12-281/2/B, Kakatiya Cly., Huzurabad, Karimnagar, TS. Changed My Name as MANCHIKATLA RAMADEVI, W/o. Manchikatla Bhasker.
NT-311773
★I, PEECHU SRINIVAS, S/o. Peechu Parthap Reddy, R/o. 2-19, Reddy Wada Galipalli, Ellanthakunta, Rajanna Dist., Sircilla, TS. Changed My Name as PEESU SRINIVAS REDDY, S/o. Peesu Parthap Reddy.
NT-311773
★I, BOMMIDI RAJAM, S/o. Bommidi Pedda Rajaiah, R/o. 4-66, Ramalachakkapeta, Metpally, Jagityal, TS. Changed My Name as BOMMIDI RAJAIAH.
NT-311773
★I, MUTHYALA NAVYA, W/o. Muthyala Bhanuchandar, R/o. 2-80, Malkapur, Boinpalli, Rajanna Sircilla, TS. Changed My Name as MUTYALA NAVYA, W/o. Mutyala Banuchender.
NT-311773

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ప్రత్యేక మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి హాజరు

కోరుట్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, ఫిబ్రవరి 20: పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య అధ్యక్షతన జరిగిన మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన రూ. 43.59 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనుల కోసం గత ప్రభుత్వం విడుదల చేసిన రూ. 50 కోట్ల నిధులతో ప్రతిపాదిత పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. బడ్జెట్‌లో జీత భత్యాలకు రూ. 5.25 కోట్లు, పారిశుధ్య నిర్వహణకు రూ. 1.39 కోట్లు, కరెంట్ చార్జీల చెల్లింపునకు రూ. 1.80 కోట్లు, రుణాల చెల్లింపునకు రూ. కోటి, హరితహారానికి రూ. 1.76 కోట్లు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రూ. 30 లక్షలు, ప్రజా సౌకర్యాల కోసం రూ. 20 లక్షలు, వార్డుల వారీగా అభివృద్ధి పనులకు రూ. 40 లక్షలు వెచ్చించనున్నట్లు వివరించారు. సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు పవన్, కమిషనర్ తిరుపతి, డీఈఈ అభినయ్, టీపీవో ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జేఏవో శివ కుమార్, మేనేజర్ రాకేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి..

ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంగా నిలుస్తాయని ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 103 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. జంబిగద్దె సమీపంలో నిర్మించిన ప్రభుత్వ స్థలంలో నిరుపేదలు వేసుకున్న పూరి గుడిసెలను అధికారులు తొలగించారని, వారికి ఇళ్లు కేటాయించి న్యాయం చేయాలని సీపీఎం నాయకులు విశ్వనాథం, రాములు, రాంబాబు ఎమ్మెల్యేకు విన్నవించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, విండో చైర్మన్ భూంరెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, అన్వర్, సజ్జు, గంగాధర్, నాయకులు ప్రభాకర్, సనావొద్దీన్, అతిక్, ఆనంద్ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి

మెట్‌పల్లి,ఫిబ్రవరి20: పట్టణ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మంగళవారం మెట్‌పల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసిరావాలని సూచించారు. 2024-25 వార్షిక అంచనా, ఆదాయం రూ. 18.89 కోట్ల 54 వేల బడ్జెట్‌కు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, కమిషనర్ మోహన్ ఉన్నారు.

పేదల శ్రేయస్సుకే సంక్షేమ పథకాలు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 20: పేదల శ్రేయస్సు కోసమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. వెల్లుల్ల, జగ్గసాగర్, కొండ్రికర్ల, కోనరావుపేట గ్రామాల్లో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు 20 మందికి రూ. 20,02,320 విలువైన చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం కొండ్రికర్లలో రూ. 5.42 లక్షలతో చేపట్టనున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ సాయిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు మారుతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 : ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హామీ ఇచ్చారు. తిమ్మాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా అతని కటుంబసభ్యులకు బీఆర్ఎస్ సభ్యత్వ ప్రమాదబీమా రూ.2లక్షల చెక్కును మెట్‌పల్లి బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, నాయకుడు రాజాగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 20 : గుంలాపూర్ గుట్ట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు భూనీలాసమేత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

సమ్మక్క-సారలమ్మ జాతరలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

వన దేవతలను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల..

ధర్మపురి,ఫిబ్రవరి20: మేడారం సమ్మక్క సారలమ్మలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం కుటుంబసమేతంగా దర్శించుకోగా ఆలయ పూజారులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమణారావు, గంగుల అశోక్, నర్సింగారావు, కృష్ణారెడ్డి, ముత్యాల కరుణశ్రీ, బలరాంరెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

ఎన్ఎస్‌వీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల, ఫిబ్రవరి 20 : శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడో సెమిస్టర్ ఫలితాల్లో ఎన్ఎస్‌వీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడో సెమిస్టర్‌లో లైఫ్ సైన్స్ నుంచి సాహైమ కౌసర్ 9.23, బీకామ్ నుంచి తుమ్మనపెల్లి వైష్ణవి 9.19, సుంకె వైష్ణవి 9.05, మాథ్స్ నుంచి గంట్యాల సమత 8.82, లైఫ్ సైన్స్ నుంచి దాసరి రమణి 8.84 జీపీఏ సాధించారన్నారు. మొదటి సెమిస్టర్ బీకామ్ నుంచి పల్లికొండ దివ్య 8.76, లైఫ్ సైన్స్ నుంచి అలేన మెహక్ 8.62 జీపీఏ సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కస్తూరి మల్లికార్జున్, అధ్యాపక, బృందం విద్యార్థులను అభినందించారు.

పది పరీక్షలపై అవగాహన

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 20 : జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పది పరీక్షలకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్, రూట్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, వెహికల్ ఇన్‌చార్జిలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే అనుమతించాలన్నారు. ఈసారి సైన్స్ సబ్జెక్టుకు సంబంధించి భౌతిక, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం పేపర్లు రెండు రోజుల్లో ఉదయం 9.30 నుంచి 11గంటల వరకు నిర్వహిస్తారన్నారు.

28న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 20 : జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను ఈ నెల 28న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 24లోగా కౌన్సిలర్లకు ఎన్నికకు సంబందించిన నోటీసు అందజేయనున్నారు. 48 వార్డులు గల జగిత్యాల మున్సిపల్‌కు 2020 జనవరిలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ చైర్‌పర్సన్ పీఠాన్ని బోగ శ్రావణి దక్కించుకుంది. బోగ శ్రావణి గత జనవరిలో శ్రావణి రాజీనామా చేయగా వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

రేపటి నుంచి మార్కెట్‌కు సెలవు

మెట్‌పల్లి,ఫిబ్రవరి20:సమ్మక్క -సారక్క జాతర సందర్భంగా వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, హమాలీ, దడ్వాయి, కూలీల విజ్ఞప్తి మేరకు మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 22 నుంచి మూడు రోజుల పాటు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి మంగళవారం తెలిపారు. మార్కెట్‌లో పసుపు కొనుగోళ్లు జరుగవని, రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : హిమ్మత్‌రావు పేటలో మంగళవారం కరీంనగర్‌కు చెందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సును జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, ఎంపీడీవో స్వరూప మంగళవారం ప్రారంభించారు. ఇంపాక్ట్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్‌రావు పరీక్షలు ఎలా రాయాలో వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారావు తదితరులున్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : నర్సింహులపల్లిలో సివిల్ సప్లయి అధికారులు మంగళవారం రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గ్రామంలోని ఓ ఇంట్లో 56 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని మల్యాలలోని ఎంఎస్ఎల్ పాయింట్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఇక్కడ సివిల్ సప్లై అధికారులు డీటీ శ్రీనివాస్, వరప్రసాద్, ఇన్‌స్పెక్టర్ స్వామి తదితరులున్నారు.

ఈ కేవైసీ ఉన్నవారికే 'పీఎం కిసాన్'

రాయికల్, ఫిబ్రవరి 20 : పీఎం కిసాన్ డబ్బులు అకౌంట్లో జమ కావాలంటే తప్పని సరిగా రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ పేర్కొన్నారు. మండలంలో మంగళవారం వ్యవసాయ అధికారులు ఈకేవైసీ డ్రైవ్ నిర్వహించారు. మండలంలో మొత్తం ఈ కేవైసీ 190, ఆధార్ సీడ్ కాని వారు 305 మంది ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి ఒకరి మృతి

సారంగాపూర్, ఫిబ్రవరి20: పోచంపేట గ్రామానికి చెందిన తోపారపు రమేశ్(48) వృత్తిలో భాగంగా కోనాపూర్ పెద్ద చెరువులోకి చేపలు పట్టడానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృత దేహాన్ని జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య లత, కూతురు ఉన్నారు. లత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

సన్మానం

జగిత్యాల, ఫిబ్రవరి 20 : తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణను జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున మంగళవారం సన్మానించారు. టీజీవో జిల్లా అధ్యక్షుడు గంగుల సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి రమేశ్, ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, జీఎస్ఆర్ విజేందర్ పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : గోపాల్‌రావుపేటకు చెందిన గాడిచర్ల రాజేందర్‌రెడ్డి ఈ నెల 19 నుంచి కనపడుటలేదని తండ్రి బాపురెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిసిన గ్రామాల్లో వెతికినా దొరకకపోవడంతో ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ వెల్లడించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

మాట్లాడుతున్న దావ వసంత

జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, ఫిబ్రవరి 20 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాకారమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలోని సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, నూతన ప్రభుత్వం అమలుచేసే పథకాలను ప్రజలందరికీ అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, డిప్యూటీ సీఈవో రఘువరణ్, పీడీ సంపత్‌రావు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ట్రస్మా కార్యవర్గానికి శుభాకాంక్షలు

టస్మా జిల్లా నూతన కార్యవర్గసభ్యులు జడ్పీ చైర్ పర్సన్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా నూతన కార్యవర్గానికి దావ వసంత శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు, జనరల్ సెక్రటరీ మహాదేవ్, ట్రెజరర్ కృష్ణప్రసాద్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తాటిపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ఫిబ్రవరి 20 : మండలంలోని 19 గ్రామపంచాయతీలకు గానూ 18 గ్రామపంచాయతీల పరిధిలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించడంతో పాటూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.1.50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొల్లపల్లె కు చెందిన పెరుగు శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఆర్ డీఈఈ రావు, ఏఈఈ జ్ఞానేశ్వర్, ఏఈఈ ఇబ్రహీం మునావర్, ఎంపీడీవో స్వప్న, ఎంపీవో వాసవి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాలాసలో సమ్మక్క జాతర

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 20: జగిత్యాల రూరల్ మండలం పొలాసలో ఈ నెల 21 నుంచి 24 వరకు సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ పడాల రవీందర్, అనువంశిక పూజారి వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన జీవన్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 20 : జిల్లా కేంద్రంలోని 13వ వార్డు సలీమా గార్డెన్ వద్ద డ్రైనేజీ మరమ్మతులు నిర్మాణ పనులు, సలీమా మజీద్ నిర్మాణ పనుల పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఎమ్మెల్సీ సూచించారు. మైనార్టీ నాయకులు బారీ, మన్సూర్, నేహాల్ పాల్గొన్నారు.

అలరించిన వీడ్కోలు పార్టీ

రాయికల్, ఫిబ్రవరి 20 : ఇటిక్యాల మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 20 : నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి 5 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆలయంలో స్వామి వారి విగ్రహాలను ఆలయ ప్రకార మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ నరసింహ స్వామి కమిటీ సభ్యులు స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ ఈవో వడ్లూరి అనూష శాలువాతో సత్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు చిలువేరి నారాయణగౌడ్, మొగిలి నర్సయ్య, మల్లేశం, బుచ్చన్న, మనోహర్, శ్రీనివాస్‌రెడ్డి, రుపతి, రమణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దిలీప్‌కుమార్, మహేశ్వర్ రెడ్డి, అనందరెడ్డి తదితరులున్నారు. జూనియర్ అసిసెంట్ రవి, అర్చకులు ఉన్నారు.

హత్యాయత్నం - కేసు నమోదు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 20: చింతలపేటలో భూ వివాదంలో హత్యాయత్నానికి పాల్పడిన ఒకరిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపిన ప్రకారం.. చింతలపేటకు చెందిన మహేశ్ రెండేళ్ల క్రితం అదే గ్రామంలోని శ్రీనివాస్‌రెడ్డికి చెందిన 23 గుంటల భూమిని కొనుగోలు చేశాడు.హద్దులు చూపించకపోవడంతో మహేశ్ కోర్టులో దావా వేశాడు. రెండు నెలల క్రితం హద్దులు పాతుకోగా, గమనించిన శ్రీనివాస్‌రెడ్డి వరిపొలం వేశాడు. దీంతో మహేశ్ హద్దు వరకు ఉన్న భూమిలో గడ్డిమందు చల్లాడు. దీంతో శ్రీనివాస్‌రెడ్డి పెట్రోల్ బాటిల్‌తో సోమవారం మహేశ్‌పై పెట్రోల్ చల్లి అగ్గిపుల్ల ముట్టించడానికి ప్రయత్నించగా తప్పించుకున్నాడు. మహేశ్ ఫిర్యాదు మేరకు శ్రీనివాస్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, ఫిబ్రవరి 20 : వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అధికారులతో తాగునీరు, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి సమీక్షించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అందించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులను